Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్


జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440352036

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 138 | Sunday : 04.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :138 | ఆదివారం : 04.05.2025 | వెల : 3 | పేజీలు : 4



## ఉగ్రవాదుల్నే కాదు మద్దతుదారుల అంతు కూడా చూస్తాం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఉగ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేస్తాం
- ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ వాతావరణ తలపిస్తోంది
- ఈ ఉగ్రవాద చర్య పాకిస్తాన్ భూ భాగం నుంచే జరిగిందని బలంగా నమ్ముతున్న భారత్

# ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతి

- రాజధాని పునఃప్రారంభ పనుల కార్యక్రమం విజయవంతం
- ప్రజలకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు
- అన్ని ప్రాంతాల సమగ్ర అభివద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం
- ప్రజల సహకారంతో, కేంద్ర మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సష్టించేలా



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా రాజధాని అమరావతి పనులు పున: ప్రారంభమయ్యాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రజల సహకారంతో, కేంద్ర ప్రభుత్వ - మిగతా 3లో



## స్కాములు చేసిన వారిని వదలం

- మంత్రి సీతక్క మాస్ వార్నింగ్
- గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తాం
- తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నంగా అమలు చేస్తాం



## వ్యాక్సిన్ తీసుకున్నా.. ఏడేళ్ల చిన్నారికి రేబిస్ వ్యాధి

- వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా ఆమెకు రేబిస్ సోకినట్లు గుర్తింపు
- వ్యాక్సిన్ చివరి డోసు తీసుకోవడానికి ముందు వ్యాధి నిర్ధారణ

## పాక్‌పై మరిన్ని ఆంక్షలు..

- పాకిస్తాన్ ఓడలపై భారత్ నిషేధం
- అన్ని రకాల మెయిల్స్, పార్శిళ్ల ఎక్చేంజీ నిలిపివేత
- వాయు, ఉపరితల మార్గాల్లో వచ్చే మెయిల్స్, పార్శిళ్లపై ఆంక్షలు
- జాతీయ భద్రతా సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం
- అంతకుముందు పాక్ నుంచి వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించిన విషయం తెలిసిందే



## చంద్రబాబూ.. రైతుల గోడు వినిపించడం లేదా?

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్
- కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదు
- కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు
- మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా?



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

ఏపీలో రైతుల ఆందోళనలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? అని ప్రశ్నించారు. జిల్లాల్లో రైతులు ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా.. 'చంద్రబాబు.. కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, - మిగతా 3లో

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి



- దీనిలో మరో మాట లేదు: మంత్రి పొంగులేటి
- గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలి
- "తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్


మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

- రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శం
- రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశం
- సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హనుమకొండ**

ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన - మిగతా 3లో



## బీ కేర్‌ఫుల్

- పలు రాష్ట్రాల్లో పిడుగుల వాన
- భారత వాతావరణ కేంద్రం హెచ్చరిక
- ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉంది



## శరవేగంగా బుల్లెట్ రైలు స్టేషన్ పనులు

- బి3 బేస్‌మెంట్ స్థాయి, స్టేషన్ గోడల బలోపేతం పూర్తయింది
- అదే సమయంలో సొరంగం పనులు చాలా వేగంగా జరుగుతున్నట్లు వెల్లడి : రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన

### కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకులు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 03:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నివాసంలో కుప్పం నియోజకవర్గ టీడీపీ విస్తరణ కమిటీ సభ్యులు ఎం మంజునాథ్ ఆధ్వర్యంలో కుప్పం చిరు వ్యాపారస్తుల సమస్యలు మరియు బలిజ కుల స్తులకు కాపు భవనం త్వరగా ఏర్పాటు చేయాలని అలాగే నిరుపేద కుటుంబస్తుడైన క్యాన్సర్ బారిన పడిన ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ఇవ్వాలని కోరారు.

## ప్రజా సమస్యల పై కడా పిడి వికాస్ మర్మత్ క్షేత్రస్థాయి పర్యటన



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం కుప్పం నియోజకవర్గంలో గల నాలుగు మండ లాలలో నుండి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి అక్కడిక క్కడే పరిష్కార మార్గాలు చూపించేందుకుగాను కుప్పం నియోజకవర్గ సమన్వ య కర్త, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాం త్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యలుకడా పిడి వికాస్ మర్మత్ వారి క్షేత్రస్థాయి పర్యటన అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ వారం, శుక్రవారం ఉదయం10గం.ల నుండి మధ్యాహ్నం1.30 నిమిషాల వరకు నియోజక వర్గంలో గల ఏదో ఒక మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది. దీని యందు గుర్తించిన సమస్యలకు పరిష్కార మార్గాల కోసం సదరు డిపార్ట్మెంట్ డివిజనల్, మండలస్థాయి అధికారులు కూడా ఈ క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొం టారు. ఈ పర్యటనలో ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. ఆయా పర్యటన వివరాలను రెండు రోజులు ముందుగా అధికారులకు తెలియ జేయడం, జరుగుతుందని కడాపిడి వికాస్‌మర్మత్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## ఉచిత వేసవిబడి విద్యార్థులకు అన్నదానం



**హిందూపురం, చిత్తూరు, ఎక్స్‌ప్రెస్, మే03:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్‌లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో 27 వ సం.రం ఉచిత వేసవి బడి విద్యార్థులకు శనివారం అన్నదానం చేయడం జరిగింది. ఉచిత వేసవిబడి నిర్వాహకులు కె. సాయికళ కె.మాళప్ప దంపతుల ఆద్వర్యంలో ఆర్‌టిసి కాలనీలో ఉన్న శ్రీ వేంకటేశ్వర మిల్క్ డైరీ యాజమాన్యం కె. అరుణ, సివి నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన వేసవి బడి విద్యార్థులకు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ స్వర్ణవిగ్రహం ఆవిష్కరణ శుభ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం సభ్యులు దూళిపేట నాగరాజు పెయింటింగ్ షాపు యజమాని స్వర్గీయ ధూళిపేట నాగరాజు సతీమణి శకుంతలమ్మ కుటుం బ సభ్యులు అమర్‌నాథ్, రాధిక ఈశ్వర్ స్వరూప్ అన్నదానం చేశారు. అదే విధంగా బాంబే స్వీట్ స్టాల్ యాజమాని నగేష్ బాబు విధ్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. అంతకుముందు వేసవి బడి విద్యార్థులు నడమ చైతన్య అనే రెండో తరగతి విద్యార్థి పుట్టినరో జు వేడుకలు ఘనముగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, ఉపాద్యాయులు బి.యస్ కుమారి, మమత, శిరి, సాయి అరవింద్ విధ్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## గిరి కుటుంబానికి అండగా ఉంటాం

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**



గిరి కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శని వారం ములూరు ఎస్టి కాలనీకి చెందిన గిరి గత నెల రోజుల క్రితం గంగాధర్ నెల్లూరు మండ ల తానా దగ్గర రోడ్డు ప్రమాదంలో ఒక కాలు కోల్పోయాడు.. ఈ సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గిరి ఇంటికి చేరుకొని గిరిని ఓదార్చారు గిరి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని గిరి కుటుంబానికి భరోసా కల్పించారు వారికి ఏం అవసరం వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు టిడిపి యువ నాయకు డు పైనేని మురళి,,మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాద వ్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ద్రౌపతి ధర్మరాజుల వారి 45వ మహాభారత మహోత్సవానికి

### ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 03:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వెదురు కుప్పం మండలం చవటగుంట గ్రామంలో జరుగుతున్న శ్రీకృష్ణ ద్రౌపతి ధర్మరాజుల వారి 45వ మహాభారత మహోత్సవానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ మరియు జీడి నెల్లూరు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ వి.ఎం థామస్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తులతో యుద్ధం చేసే కాలం పోవాలి.. కలంతో యుద్ధం చేసే కాలం రావాలి.. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు
కలం మరియు గళంతో అనునిత్యం ప్రజా చైతన్యానికి మీడియా కృషి చేయాలి

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:** కత్తులతో యుద్ధం చేసే కాలం పోవాలి కలంతో యుద్ధం చేసే కాలం రావాలి అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల అన్నారు శనివారం ఎస్ఆర్ పురం మండలంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా స్వేచ్ఛదినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు అలాగే ఎస్ఆర్‌పురం అటవీ ప్రాంతంలో వల్లెమ్మ అనే మహిళకు కుమార్తె కలదు ఆమె నలుగురు పిల్లల ను వల్లెమ్మ దగ్గర వదిలి ఎక్కడికో వెళ్లిపోయింది ఆ నలుగురు పిల్లలు వల్లెమ్మ అవ్వ దగ్గర పెరుగుతున్నారు వారికి కూడు గుడ్డ లేక నిరుపేదరికంలో అడవిలో జీవిస్తున్నారు ఒక పూట



తిని రెండు పుట్ల వస్తుఉండే పరిస్థితి అలాంటి పేదరిక కుటుం బాన్నికి ఏపీయూడబ్ల్యూజే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ మీడియా ఆధ్వర్యంలో 20 కేజీల బియ్యం బస్తా 20 రకాల ఇంటి సరుకులను వారికి అందించడం జరిగింది... ప్రతి ఒక్కరూ సమాజంలో సేవ దృక్పథంతో మెలగాలని అప్పు డే సమాజ శ్రేయస్కులవుతామని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తిరుమల




తెలిపారు అనంతరం ఆ పేదరికంలో ఉన్న వల్లెమ్మకు కార్వేటి నగరం మండలం సాక్షి రిపోర్టర్ రాజా కొంత ఆర్థిక సహాయా న్ని అందించారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జయప్రకాష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎంజీఆర్ సంయుక్త కార్యదర్శి రాజ య్య ట్రెజరర్ నరేష్ ఈసీ మెంబర్ సతీష్ మునికృష్ణ పాల్గొ న్నారు

## ప్రతిభను పదును పెడుతూ నృత్యంలో తమ ప్రత్యేకతను చాటుతున్న కుప్పం విద్యార్థులు

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే03:** కుప్పం పట్టణంలోని సుజ్ఞానంద ఆశ్రమంలో శనివారం నుపుర నృత్యార్పణ కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 3 రోజుల డ్యాన్స్ వర్క్ షాప్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, నాట్య గురువు ఉదయ్ కాంత్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, నాట్య గురువు కల్పన దేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఇటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలు నేటి సమాజంలో ఎంతో అవసరం అని, ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనకు శిక్షణ ఇచ్చే గురువులకు మరి యు నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను, చిన్నారులను ప్రోత్స హిస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియ చేశారు.

**ఉత్తమ కళాకారిణిగా పేరొందడమే లక్ష్యం :** వి.ఆర్. సమీక్ష . అమ్మ వి.శృతి, నాన్న ఎం.ఆర్.వెంకటేష్ నాకు చిన్నప్పటి నుంచి నాట్యం అంటే ఇష్టం. చదువుతూనే కూచిపూడి శాస్త్రీయ నృత్యంలో సాధన చేస్తున్నా. శిక్షణ తీసుకుంటున్నా. జిల్లా, రాష్ట్ర, స్థాయిల్లో 50కి పైగా శ్రీకాళహస్తి, బెంగళూరు, కాణిపాకం వంటి పలు వేదికలపై ప్రదర్శనలిచ్చా.. బహుమ తులు పొందాను. జాతీయ స్థాయిలో భారతీయ నృత్య ప్రదర్శ నలు ఇచ్చి ఉత్తమ కళాకారిణిగా పేరు సాధించాలనేది నా లక్ష్యం. ప్రోత్సహిస్తున్న అమ్మానాన్నలు, ఉపాధ్యాయులు, గురు వులకు కృతజ్ఞతలు.

**ఆకట్టుకున్న ఎం.వైనవి కూచిపూడి నృత్యం :** భారతదేశంలోని ఆరు శాస్త్రీయ నృత్య శైలులలో ఒకటైన కూచిపూడి నృత్యాన్ని ప్రోత్సహిస్తూ కుప్పం పట్టణంలోని సుజ్ఞా నంద ఆశ్రమంలో నుపుర నృత్యార్పణ కూచిపూడి ఆర్ట్ అకా డమీ నాట్య గురువులు ఉదయ్ కాంత్, కల్పన దేవిల ఆధ్వ





ర్యంలో 3 రోజుల నిర్వహించిన డ్యాన్స్ వర్క్ షాప్‌లో ఎం. వైనవి కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకొంది. కుప్పం పట్టణానికి చెందిన నాన్న కె. మురళీ, అమ్మ ఎం.చైత్ర ముద్దు ల కుమార్తె ఎం.వైనవి(12) కుప్పం మోంట్ ఫోర్ట్ స్కూల్లో



8వ తరగతి చదువుతూనే చిన్నప్పటి నుంచి నాట్యం అంటే ఇష్టంతో కూచిపూడి నృత్యంలో ఆరు సంవత్సరాలు నుండి సాధన చేస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్య ప్రద ర్శనలో పాల్గొని అనేక బహుమతులు పొంది అందరిని ఆకట్టు కొంది. అంతే కాకుండా కుప్పంలో నిర్వహించిన 3 రోజుల డ్యాన్స్ వర్క్ షాప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహు మతి సాధించింది. రమణీయం ఆ నాట్యం. రసమయం ఆ చిన్నారు ల నృత్యం. అత్యంత రసరమ్య మధురంగా సాగిన కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను కట్టిపడేసింది.

## ఎస్.సి.వి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 03:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడ పి నాయకులు, కార్యకర్తలు, ఎస్‌సివియూత్ ఆధ్వర్యంలో జన్మదిన కేకులను ఏర్పాటు చేసి ఆనందోత్సాహాలతో జన్మదినాన్ని నిర్వహించారు. పార్టీలకు అతీతంగా శ్రీకా ళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, తిరుపతి నియోజక వర్గాలుకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్య కర్తలు ఎస్.సి.వి నాయుడును కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు స్కిట్ మాజీ చైర్మన్ గురు దశరదన్, దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ జన్మదిన కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేయించారు. గజ పూలమాలతో సత్కరించి పూల కిరీటాన్ని అలంకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎస్‌సివి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.ఎస్సీవీ యూత్ ఎస్సీ సెల్ నాయకులు ఈర్ల కిషోర్ ఆధ్వర్యంలో యువ నాయకులు ఏర్పాటు చేసిన జన్మ దిన కేక్‌ను ఎస్సీవీ నాయుడు కట్ చేశారు. భారీ గజ మాలతో ఎస్సీవీ నాయుడును సత్కరించారు. తొట్టంబేడు మండలం కొనతనేరి సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్



హరి నాయుడు ఆధ్వర్యంలో మండల నాయకులు జన్మదిన కేకును ఏర్పాటు చేసి ఎస్‌సివి నాయుడు చే కట్ చేయించారు. గజ పుష్పమాలతో పాటు ఆకర్షణీయమైన తలపాక ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఎస్సీవీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అలాగే పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానంగా తీసు కువచ్చిన జన్మదిన కేక్‌లను ఎస్‌సివి నాయుడు కట్ చేసి, ఆనందోత్సాహాలు నడుమ జన్మదిన వేడుకలు నిర్వహించు కుంటూ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాలు విచ్చే సిన నాయకులు పుష్ప మాలలు, పుష్ప గుచ్చాలు, శాలువలతో



ఎస్‌సివి నాయుడును ఘనంగా సత్క రించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఎస్‌సివి యూత్ నాయకులు మోగరాల గణేష్, హరి నాయుడు తదితరులు ప్రముఖ చిత్రకారుడిచే రూపొందించిన ఎస్‌సివి చిత్రాన్ని బహుకరించారు. పార్టీ నాయకులు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను తీసుకొచ్చి ఎస్సీవీ నాయుడుకు అంద జేశారు. పలువురు వామపక్ష పార్టీల నాయకులు ఎస్‌సివికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యక ర్తలు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

### ప్రజల గొంతుకగా పాత్రికేయులు

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే03:** ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా వరదయ్య పాలెం ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సామర్లహరి అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఈ ప్రాంతం నేడు ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందు తున్న విషయం గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికే యులు కొన్ని ముఖ్య మైన విషయాలపై చర్చించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 3న జరుపుకునే ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినో త్సవం పాత్రికేయుల ఆత్మీయత,సమర్పణకు నివాళి అర్పించే ప్రత్యేకమైన రోజు. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు పోరాడే వారిని గౌరవించే ఈ రోజు, వాస్తవాలను వెలికితీసే జర్నలిజం పట్ల సమాజం కలిగించాల్సిన నమ్మకాన్ని మరింత బలపరు స్తుందన్నారు. ఈ సమావేశం ప్రధాన లక్ష్యం గొంతులేని ప్రజలకు గొంతుకగా మార డం, వారి సమస్యలను ప్రభు త్వ దృష్టికి తీసుకెళ్లడం. సమా చార స్వేచ్ఛ ద్వారా సమాజా న్ని మేల్కొలపడం పాత్రికేయుల ముఖ్యమైన బాధ్యతగా సమా వేశంలో హైలైట్ చేయబడిం దని పేర్కొన్నారు. వాస్తవ



విషయాలను ప్రజలకు చేరవేసే ప్రక్రియలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సవాళ్లు, బెదిరింపులు,తప్పుడు ఆరోపణలు వంటి అంశాలపై కూడా చర్చ జరగింది. అయినప్పటికీ, పత్రికా విలువను కాపా డేందుకు, ప్రజల హక్కుల కోసం నిలబడి మాట్లాడేం దుకు పాత్రికేయులు ముందంజలో ఉన్నా రన్నారు. ప్రజల్లో పత్రికల పై విశ్వాసంపెంచేలా నిబద్ధతతో పనిచేయడం మీడియా కర్తవ్యమని,ప్రజా ప్రయోజనాలే ముఖ్య మని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పున రుద్ఘాటించారు. ఈ సమావేశం ఒక స్పష్ట మైన సందేశాన్ని ఇచ్చిందన్నారు. పత్రికా స్వేచ్ఛ అనేది ఓ విలాసం కాదు, అది ప్రజాస్వామ్యంలో ఆవశ్యకమైన అస్త్రంగా అభి వర్ణించారు. పాత్రికేయులు ఉమ మహేష్, కాతారి ప్రశాంత్, దొడ్డి శేఖర్, ఢిల్లీప్రకాష్, ఇళయరాజా, ఎలియేజర్ పల్లిపట్టు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రబాబూ..
# రైతుల గోడు వినిపించడం లేదా?

-మొదటిపేజీ తరువాయి

పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా?.

**రైతుల ఆందోళనపై వైఎస్ జగన్ ట్వీట్**

ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే, ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాభాలో 60శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారితీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? వెంటనే ప్రభుత్వం తరపున మార్కెట్లో జోక్యం చేసుకోవాలని, కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని



డిమాండ్ చేస్తున్నాను' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# దోస్త్.. నోటిఫికేషన్ రెడీ

**హైదరాబాద్ :** తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2025-25 విద్యాసంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ నోటిఫికేషన్ మే 2న వెలువడింది. జూన్ 23 వరకు మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగనుంది. విద్యార్థులు మొదటి విడతలో రూ.200 చెల్లించాలి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇక రెండు, మూడో విడతల్లో రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. 21 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 10 నుంచి 22 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. విద్యార్థులకు మే 29న సీట్లను కేటాయించనున్నారు. అదేవిధంగా మే 30 నుంచి జూన్ 8 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు నిర్వహించి, మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. రెండో విడత సీట్లను జూన్ 13న కేటాయించనున్నారు. ఇక చివరి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించి.. జూన్ 13 నుంచి 19 మధ్య వెబ్‌ఆప్షన్లు నమోదుచేసుకోవచ్చు. వీరికి జూన్ 23న సీట్లను కేటాయించనున్నారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తయిన తర్వాత జూన్ 30 నుంచి డిగ్రీ కాలేజీల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గత విద్యాసంవత్సరానికి సంబంధించి 'దోస్త్' ప్రవేశాల పరిధిలో రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 1054 డిగ్రీ కాలేజీలుండగా, వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాన్ దోస్త్ కాలేజీలు 63 ఉన్నాయి. మిగిలినవి ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 3,86,544 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని విశ్వవిద్యాల యాల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ తదితర కోర్సుల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీచేస్తారు.

**దోస్త్ 2025 షెడ్యూలు..**



మొత్తం మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ చేపట్టనున్నారు. డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం హానర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీబీఎం, బీసీఏతో పాటు ఇతర కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

మొదటి దశ ప్రవేశాలు ఇలా..

మే 3 నుంచి 21 వరకు దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

రిజిస్ట్రేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.

విద్యార్థులకు మే 29న మొదటి విడత డిగ్రీ సీట్లను కేటాయించనున్నారు.

**రెండో దశ ప్రవేశాలు ఇలా..**

రెండో విడత దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది.

రెండో విడత వెబ్ ఆప్షన్లకు మే 30 నుంచి జూన్ 9 వరకు అవకాశం కల్పించనున్నారు.

విద్యార్థులకు జూన్ 13న రెండో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

**మూడో విడత ప్రవేశాలు ఇలా..**

దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 13న ప్రారంభంకానుంది.

విద్యార్థులు జూన్ 19 వరకు దరఖాస్తులు సమర్పించాలి.

చివరి విడత వెబ్ ఆప్షన్లకు జూన్ 13 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు.

విద్యార్థులకు జూన్ 23న మూడో విడత డిగ్రీ సీట్లను కేటాయిస్తారు.

జూన్ 30 నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభంకానున్నాయి.

# అడ్డగోలు నిర్మాణాలు



**హైదరాబాద్ :** భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని కేటాయించి ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేలా ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు ఇదే అదనుగా భావించి సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలను, భవనాలను ఏర్పాటు చేసుకొని దర్జాగా లబ్ధిపొందుతున్నారు.. దీనిని నివారించాల్సిన గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులు మామూళ్ళ మత్తులో ఊగిపోతూ చూసీచూడనట్లు వ్యవహరిస్తు న్నారు పైగా రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయం టూ అధికారులను బెదిరిస్తూ దర్జాగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా నిబంధనలకు విరు ద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా సర్కారు భూమిలో వాణిజ్య దుకాణాలు, భవనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇదేమిటని అడిగే నాథుడు లేకపోవడంతో వారు అడిందే ఆట పాడిందే పాటలా కొనసాగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ మండలం సీహెచ్ కోనాపూర్ గ్రామ శివారులోని గేట్ వద్ద సర్వే నం బర్ 54లో గల ప్రభుత్వ భూమిని గతంలో వీరేశం యాదవ్ అనే వ్యక్తికి సాగు చేసుకోవడానికి కొంత భూమిని కేటాయించారు. కాగా గత నాలుగైదు సంవత్సరాల క్రితం సదరు లబ్దిదారుడు ఆ భూమిని సాగు చేయకుండా ఆ స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా భవనం నిర్మించుకున్నారు.అంతేగాకుండా రేకులతో వాణిజ్య దుకాణాలను ఏర్పాటు చేసి కిరాయికి ఇవ్వడం జరిగింది. ఈ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు కూడా తీసుకోకుండా తనను అడిగేవారు లేరంటూ దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇందుకు తగ్గట్టు సంబంధిత అధికా రులు సైతం అతనికే వత్తాసు పలకడంతో అడ్డూఅదుపు లేకుండా పోయిం ది. ప్రభుత్వం కేటాయించిన భూమిలో కేవ లం సాగు మాత్ర మే చేసుకోవాలనేది నిబంధన. ఒకవేళ లబ్దిదారుడు సాగు చేసుకోని పక్షంలో ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీ నం చేసుకోవాలి. కానీ ఇక్కడ అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో సద రు లబ్దిదారుడు దర్జాగా భవనాన్ని నిర్మించడమే కాకుండా వాణిజ్య దుకాణాలను కూడా ఏర్పాటు చేసుకొని కావల్సినంత రాబడి పొందుతున్నాడు. ప్రభుత్వ భూమి లో యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడలేదు. ఎందుకని ఆరా తీస్తే కిందిస్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అండదండలు ఉన్నాయని అధికారులే చెప్ప డం విశేషం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన అతనిపై చర్యలు తీసుకోక పోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదుపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసు కోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు మామూళ్ళకు తలొగ్గి అక్రమ నిర్మా ణాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు నేరం..**

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినట్లు మా దృష్టికి రాలేదు. తాను ఇటీవలే బాధ్యతలు తీసుకున్నాను. అయినా ప్ర భుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం నేరం. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, వ్యాపారం చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటాంనోటీసులు జారీ చేస్తాం సర్వే నంబర్ 54లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన విషయంలో విచారణ చేపడుతున్నాం. వీరేశం యాదవ్కు నోటీసులు జారీ చేస్తాం. ఎవరైనా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

## ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు.

## ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతి

-మొదటిపేజీ తరువాయి

మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కాగా.. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న(శుక్రవారం) పర్యటించారు. ప్రధానిమోదీ పర్యాటన ఆసక్తికరంగా సాగింది. అమరావతి సభ వేదిక నుంచి ఏపీలో రూ. 58 వేల కోట్ల పనులకు మోదీ శ్రీకారం చుట్టారు. ఏపీలో పలు ప్రాజెక్టులకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతి సభకు ఏపీలోని వివిధ జిల్లాల నుంచి రైతులు, ప్రజలు భారీగా తరలి వచ్చారు. అమరావతి సభ కోసం ఏపీ ప్రభుత్వం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లాల నుంచి ప్రజలను తీసుకురావడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

**హైదరాబాద్:** గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. "తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వాడుతున్నాం. ఫేజ్-1 నుంచి ఫేజ్-4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదు" అని పొంగులేటి తెలిపారు

## హామీలు సరే..
## ఆచరణ ఎప్పుడు?

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర సమితికి తల బొప్పి కట్టింది. ఇక నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. వాటిల్లో కొన్ని మాత్రమే అమలులో పెట్టింది. అమలు ఉన్న పథకాలు కూడా అంతంతమాత్రంగానే ప్రజలకు చేరువవుతున్నాయి. ఇక ఇదే విషయాన్ని ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ప్రస్తావిస్తే.. కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగుతోంది. ఇది ఊహించిన పరిణామమే అయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకుంది.ఇటీవల జరిగిన ప్రతి సమావేశంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతున్నారు. చివరికి ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరితే.. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని.. కార్మికులు సమ్మెకు దిగితే నష్టం తీవ్రంగా వాటిల్లుతుందని వాపోయారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం బాగోలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతున్నామని రేవంత్ రెడ్డి పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగో లేనప్పుడు.. అని హామీలు ఎవరు ఇవ్వమన్నారు? ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించమని ఎవరు చెప్పారు? నాడు అవుటర్ రింగ్ రోడ్డు ను లీజుకు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిని లెక్కలతో సహా వివరించారు. మరి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు మొత్తం అమలు చేయాలంటే డబ్బులు ఉండాలనే విషయం రేవంత్ రెడ్డికి తెలియదా.. అంటే అధికారం కోసం ఎన్ని హామీలైనా ఇస్తారా? చివరికి ఓట్లు వేయించుకొని ప్రజలను వెర్రివాళ్లను చేస్తారా? అంటూ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.. ప్రతి సమావేశంలోనూ బడ్జెట్ పద్మనాభం లాగా లెక్కలు వేయడం.. తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పడం.. పరిపాటిగా మారిపోయిందని.. రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీల అమలుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

## ఈ మామిడి కాయల కోసం బౌన్సర్లు...

**ఖమ్మం :** కిలో మామిడి పండ్ల రేటు ఎంత ఉంటుంది..? రూ.200 లేదా రూ.300 రూపాయలు ఉంటుంది. కానీ ఒక్కసారి ఊహించుకోండి... ఒక కిలో మామిడి పండ్ల ధర అక్షరాలా మూడు లక్షల రూపాయలు.. పలుకుతోంది. వినడానికి ఎంతో ఆశ్చర్యంగా ఉంది కదూ? అంత పెద్ద మొత్తంలో ధర పలకడానికి ఆ మామిడి పండ్లలో అంత ప్రత్యేకత ఏముందో తెలుసుకోవాలని ఉందా..? అయితే దీనిని మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే.. ఆ అరుదైన మామిడి పండ్లనే 'మియాజాకీ' అంటారు. వాటికున్న డిమాండ్‌ను బట్టి ధర ఒక్కోసారి కిలో మూడు లక్షల రూపాయల వరకు పలుకుతుంది.ఈ అద్భుతమైన విషయాన్ని తెలుసుకున్న ఖమ్మం నగరానికి చెందిన ఓ రైతు కరోనా లాక్‌డౌన్ సమయంలో ఒక ఆసక్తికరమైన ఆలోచన చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంత డిమాండ్ ఉన్న ఈ మామిడిని మన నేలపై పండిస్తే ఎలా ఉంటుందని ఆలోచించి వెంటనే రంగంలోకి దిగారు. మధ్యవర్తుల ద్వారా కాలిఫోర్నియా నుండి ఒక్కో మొక్కను అక్షరాలా 12 వేల రూపాయలు వెచ్చించి మరీ 30 మొక్కలను దిగుమతి చేసుకున్నాడు. 2020లో నాటిన ఈ మొక్కలు ఇప్పుడు బంగారు పంటను పండిస్తున్నాయి.ఆ రైతు చెప్పిన వివరాల ప్రకారం.. ఒక్కో చెట్టుకు 2024లో 30 కాయలు కాగా, 2025లో ఏకంగా 80 కాయలు కాశాయి. ఒక్కో కాయ బరువు దాదాపు 500 గ్రాములు ఉంటుందట.. ఇతర మామిడి రకాల కంటే ఇది నెల ముందుగానే పూత, కాతకు రావడం మరో విశేషం. ఇక్కడి నేల ఈ పంటకు అనుకూలంగా ఉండటంతో.. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని కడియం నర్సరీ నుండి ఒక్కో మొక్కను 3,500 రూపాయల చొప్పున మరో 120 మొక్కలను కూడా కొనుగోలు చేశారు. అదనంగా మరో ఎకరం విస్తీర్ణంలో ఈ సాగు చేపట్టగా, ప్రస్తుతం వచ్చిన పండ్లను కేవలం కుటుంబ అవసరాల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన పంటను త్వరలోనే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నాడు. మియాజాకీ మామిడి రకాన్ని పండిస్తోన్న కాకినాడ రైతు.. కేజీ రూ.2.7 లక్షలుజిల్లా ఉద్యాన అధికారులు ఈ అరుదైన మామిడి రకం గురించి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి డిసెంబర్ మధ్యలో ఈ తోట పూతకు వస్తుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ పండ్ల ధర కిలో 2.50 లక్షల నుండి 3 లక్షల రూపాయల వరకు పలుకుతాయన్నారు. రాష్ట్రంలో బహుశా ఈ ఒక్క రైతు మాత్రమే ఈ రకం మామిడిని సాగు చేస్తున్నారని భావిస్తున్నారు. ఈ రకమైన మామిడి రసం పీల్చే పురుగులు (తామర పురుగులు, నల్లి) మరియు ఆకుమచ్చ వంటి తెగుళ్లకు త్వరగా గురవుతుంది. ఈ పండ్లకు ఇంత అధిక ధర ఉండటానికి ప్రధాన కారణం వాటి ప్రత్యేకమైన రుచి, క్రీమీ ఆకృతి.. పరిమిత ఉత్పత్తి. ఇవి ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉండి చాలా తియ్యగా ఉంటాయి.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



### శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం

# విజయవంతం చేయాలి

### హిందూ ధర్మ పరిరక్షణ సమితి



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులకు మనవి కుప్పం పట్టణంలో నెలకొన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం దాదాపు 40సంవత్సరాలు తర్వాత చేపడుతున్న సందర్భంలో గుడి ఆలయ కమిటీ సభ్యులతో సంప్రదించి కుంభేభిషేకాన్ని జరిపే దినాలు ఈ నెల 6, 7, 8 తేదీల్లో జరుగును అదేవిధంగా 8తారీకు నుంచి 14 తారీకు వరకు బ్రహ్మోత్సవాలు జరుగును కావున హిందూ సోదరులు అందరు కూడా కుంభాభిషేక కార్యక్రమం మరియు బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రతి ఒక్కరు మీ బాధ్యత అని గుర్తించి కలిసికట్టుగా ఘనంగా జరుపుకోవాలని కోరి ప్రార్ధన..హిందూ ధర్మ పరిరక్షణ సమితి కుప్పం

## కల్వరి అమౌంట్ అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

ఎస్ఆర్ పురం మండలం చిన్న తయ్యూరు కల్వరి మౌంట్ ఫ్యామిలీ ఫెస్టివల్ శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు కల్వరి మౌంట్‌లో శనివారం గంగాధర్ నెల్లూరు నియోజ కవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కల్వరి మౌంట్ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఈ చర్చికి రావడానికి దారి సరిగా లేదు మొదటగా ఇక్కడికి సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాను ఈ కల్వరి మౌంట్ ఫ్యామిలీ ఫెస్టివల్ ఉత్సవానికి ఏ అవసరం వచ్చినా నేను వాటిని పరిష్కరిస్తాను అలాగే కల్వరి మౌంట్‌లో పొజిషన్ సర్టిఫికేట్ తీసి ఇచ్చే బాధ్యత నాదే అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు అలాగే ఇక్కడ ఇంతమంది పాస్టర్లను వారి కుటుంబ సభ్యులను కల్వరి మౌంట్‌లో కలవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలియజేశారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 5000 మంది క్రైస్తవులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డీఎస్ సౌందర్య పండియన్ పాస్టర్ మాథ్యూ, పాస్టర్ అన్బుదాస్ వినోద్ కుమార్, ఏసుమణి,వినయ్, జాన్ సాల్మన్ యేసు రత్నం సతీష్ సురేష్ యాకోబ్ పరదేశి ప్రకాష్ ఉపదేశకులు పాల్గొన్నారు.

## ప్రగతి పనులుకు తుడా నిధులు కేటాయించండి

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 03:**



వరదయ్యపాళెం మండలంలో చేపట్టాల్సిన ప్రగతి పనులు,పలు సమస్యలను తుడా కమిషనర్కు వివరిస్తున్న ఎమ్మెల్యే సత్యవేడు నియోజకవర్గంలో పలు ప్రగతి పనులకు తుడా నిధులు మంజూరు చేసి దీర్ఘకాలంగా నెలకొన్న పలు ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తుడా కమిషనర్కు విన్నవించారు. శనివారం తిరుపతిలోని తుడా కార్యాలయంలో కమిషనర్ మౌర్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పలుసమస్యలను, ప్రగతి పనులను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. వరదయ్యపాళెంలో ఏటా వర్షాల కారణంగా రహదారుల జలమ యమై రాకపోకలకు ఇబ్బందులు నెలకొన్న దృష్ట్యా మురుగుకాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన గతంలో కమిషనర్ వరదయ్యపాలెం మండలం వచ్చి పరిశీలించి మురుగు కాలువ పనుల నిర్మాణాలకు టెండర్లకు త్వరలో పిలిచి పనులు ప్రారంభి స్తామని తెలిపారు. సత్యవేడు మండలంలోని వానెల్లూరులో 18 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, పేదలకు గృహ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నారాయ ణవనంలో ఎకోపార్కు ఏర్పాటునకు సహకరించాలని విన్నవించారు. అరణి యార్ ప్రాజెక్టులో పర్యాటక అభివృద్ధికి అదనంగా మరో రూ.40లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరారు సత్యవేడులో తుడానిధులతో తుదిదశకు చేరుకున్న అంబేద్కర్ ఉద్యానవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని ఈ సందర్భంగా ఆహ్వానించారు. ఎంఎల్ఏ అభ్యర్థనపై కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్.సి.వి యూత్ అన్నదానం కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

శ్రీకాళహస్తి మాజీశాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు 70వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎస్‌సివి యూత్ ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు ఎస్‌సివి దిలీప్ కుమార్, సత్రవాడ ప్రవీణ్ కుమార్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఎస్.సి.వి నాయుడు జన్మదిన పురస్కరించుకొని ఎస్సీవీ యూత్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద ఎస్సీవి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి యువ నాయకులు ఎస్.సి.వి దిలీప్ కుమార్,సత్ర వాడ ప్రవీణ్ కుమార్ ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.వి యూత్ నాయకులు ఢిల్లీ ప్రతాప్, చెందు, సుదర్శన్ నాయుడు, ధనంజయ నాయుడు, గాలి మోహన్ నాయుడు, టిడిపి నాయకులు మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నారాయణ యాదవ్,సర్పంచ్ బాలాజీ నాయుడు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 5న పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.




**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

ఈ నెల 5న సోమవారం పలమనేరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హాల్ నందు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించి పరిశీలించి పరిష్కారం చేయడం జరుగుతుంది. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని మండలాలకు సంబంధించి పలమనేరు మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేకంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం వల్ల చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పలమనేరులో పరిశ్రమల పర్పాటుకు కృషి



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

పరిశ్రమల ఏర్పాటుకు పలమనేరు ఎంతో అనుకూలమైన ప్రాంతమని నూతన పారి శ్రామికవేత్తలకు పలమనేరు ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేలా అధికారులు అవగాహన కల్పించాలని శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని తన కార్యాలయంలో శనివారం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుబ్బారావుతో ఆయన సమావేశం అయ్యారు. పలమనేర్ నియో జకవర్గంలోని గంంద్రాజు పల్లె, మరియు పట్టణ సమీపంలోని పారిశ్రామికవాడల్లో కొనసాగుతున్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గా నికో పారిశ్రామిక పార్కును ఏర్పాటుచేస్తున్న అంశంపై ఈ సందర్భంగా చర్చించారు. పట్టణ సమీపంలోని నాగ మంగళం వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి నుంచి వీ.కోట వరకు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు చాలా అను వైన అవకాశాలు ఉన్నాయని కాబట్టిఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు పెట్టాలనినే యోచన ఉన్న పారిశ్రామికవేత్తలకు ఆ దిశగాసూచనలిచి ప్రోత్సహించాలని ఆయన జెడ్ఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ మేనేజర్ ఇస్మాయిల్ మరియు సిబ్బంది ఉన్నారు.

### పంచాయతీ అధికారి సుధాకర్ రావును

## మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

పన్నులు, పన్నేతర వసూళ్లలో చిత్తూరు జిల్లాకి ప్రధమ స్థానం సాధించిన సందర్భంగా ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌చే అవార్డు అందుకున్న చిత్తూరుజిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావను శనివారం కలిసి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలియజేసిన పాత్రికేయులు

### పలమనేరులో ప్రారంభమైన

## ఈస్ట్ మన్ ఎక్స్ పోర్ట్స్ గ్లోబల్ క్లాథింగ్ ప్రైవేట్ లిమిటెడ్






**గంగవరం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 03:**

పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, ఆధ్వర్యంలో తిరుపూర్‌కు చెందిన ఈస్ట్ మన్ ఎక్స్ పోర్ట్స్ గ్లోబల్ క్లాథింగ్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్స్ టైల్స్ పరిశ్రమ పలమనేరు పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసి సుమారు 4వేల మందికి ఉపాధి కల్పించేందుకు గాను నియోజకవర్గంలోని ఐకేపి మహిళలతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్‌డిఏపీడీ శ్రీదేవి, ఈస్ట్ మన్ ఎక్స్ పోర్ట్స్ గ్లోబల్ క్లాథింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో రితేష్ కుమార్, జనరల్ మేనేజర్ మొయిద్దీన్, డిఐసి ఏడి వెంకటరెడ్డి, ఏపీఐఐసి మేనేజర్ ఇస్మాయిల్, పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డిలతో పాటు ఏ.పీ.ఎంలు, డీపీఎంలు, సిసిలు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా ప్రారంభమైన

## శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే03:**

శాంతిపురం మండలంలోని తుమ్మిసి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయం యొక్క వార్షిక బ్రహ్మోత్సవాలు అతి వైభవంగా శనివారం ప్రారంభమైంది.ఉదయం 7గంటల నుండి స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రసాద వినియోగ కార్యక్రమం అనంతరం సాయంత్రంస్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా అత్యంత వైభవంగా మంగళ వాయిద్యాలుతో ఉభేదారులు తుంసి గ్రామస్తులచే నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణోత్సవం సోమవారం మేలు దీపో కార్యక్రమాలను అతి వైభవంగా నిర్వహించబడును అని కార్యనిర్వాహకులు కె .శేఖర్, కే.రామచంద్ర నాయుడు, పి.వి రాధాకృష్ణ, కే మంజునాథ్, కే నాగరాజ్, టీఏ. మంజునాథ్, వి చంద్రకుమార్, యల్లాగరం ఫ్యామిలీ, మరియు తుమ్మిసి గ్రామస్తులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు, భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

# స్పోర్ట్స్

## టీ20ల్లో సాయి సుదర్శన్ ప్రపంచ రికార్డు



టీ20ల్లో గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ 2025లోనూ తన బ్యాటింగ్ తో సత్తా చాటుతున్నాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. దీంతో టీ20ల్లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో ఒక్క మ్యాచ్ లో కూడా డకౌట్ కాకుండా రెండు వేల పరుగులు చేసిన తొలి క్రికెటర్ సాయి సుదర్శన్ అరుదైన ఘనతను సాధించాడు. నిన్న రాత్రి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో సుదర్శన్ ఈ ఫీట్ నెలకొల్పాడు. అంతేకాదు, టీ20ల్లో భారత్ తరుపున అత్యంత వేగంగా 2 వేల పరుగులు చేసిన క్రికెటర్ గానూ సాయి రికార్డు నెలకొల్పాడు. కేవలం 54 ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ సాధించి సాయి సుదర్శన్ తొలి స్థానంలో ఉండగా.. 59 ఇన్నింగ్స్ లో ఈ ఘనత సాధించిన సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో నిలిచారు. ఓవరాల్ గా సాయి రెండో స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా బ్యాటర్ మార్ష్ మొదటి స్థానంలో ఉన్నాడు. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ గుజరాత్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. శుభ్‌మన్ గిల్(76), జోస్ బట్లర్(64), సాయి సుదర్శన్(48)లు బ్యాటింగ్‌తో చెలరేగడంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ జట్టును గుజరాత్ బౌలర్లు 186/6 పరుగులకే కట్టడి చేశారు. సన్‌రైజర్స్ బ్యాటర్లలో అభిషేక్ శర్మ(74) తప్ప మరెవరూ రాణించలేకపోయారు. ట్రావీస్ హెడ్(20), హెన్రిచ్ క్లాసెన్(23), నితీశ్ రెడ్డి(20)లు తక్కువ స్కోరుకే ఔటయ్యారు. గుజరాత్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ రెండేసి వికెట్లు పడగొట్టగా.. ఇశాంత్ శర్మ, కోయెట్జి తలో వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో పాయింట్స్ టేబుల్ లో గుజరాత్ రెండో స్థానానికి చేరుకుంది.

## విరాట్ కోహ్లీ సిక్స్‌లు చూశారా..

### ఏకంగా ఐదు సిక్స్‌లతో రెచ్చిపోయిన కింగ్



కింగ్ కోహ్లీ మరోసారి తన క్లాస్ చూపించాడు. ఈ సీజన్‌లో ఏడో అర్ధశతకాన్ని నమోదు చేశాడు. వరుసగా మూడో హాఫ్ సెంచరీ కొట్టాడు. సాధారణంగా కోహ్లీ కాస్త నెమ్మదిగా ఆడతాడనే విమర్శ ఉంది. తన ఇన్నింగ్స్‌లో సిక్స్‌లు అరుదుగా ఉంటాయి. అయితే తాజా మ్యాచ్‌లో మాత్రం కోహ్లీ రెచ్చిపోయాడు. చిన్నస్వామి స్టేడియంలో సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతన్నాయి. ఆ మ్యాచ్‌లో చెన్నై కెప్టెన్ ధోనీ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన కోహ్లీ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. 33 బంతుల్లో 62 పరుగులు చేసి అవుటయ్యాడు. అతడి ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 187కు పైగా ఉంది. మైదానం నలువైపులా సిక్స్‌లు కొట్టి బెంగళూరు అభిమానులను అలరించారు. బెంగళూరు భారీ స్కోరుకు బాటలు వేశాడు.